[www.appgv.org](http://www.appgv.org)

appgv.email@gmail.com



# ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి

సమస్తమూ నిండి ఉన్న

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని

నా యజమానిగా స్వీకరిస్తున్నాను.

సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా

నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.

నా సమస్తానికి ప్రభువు అయిన

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి

నా కృతజ్ఞతలు


**గిరిధర్ వాణి సత్యవర్ష**

ప్రచురణకర్త : ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్ సింగ్

గిరిధర్ వాణి సత్యవర్ష

9-62-77, మైన్ స్ట్రీట్,

ఇస్లాంపేట, విజయవాడ -1

ఫోన్ : 0866 - 3294745



**ఈ సంచిక ప్రాప్తిస్థానము**



Copy Rights Reserved



వెల : రూ. 25/-

పోస్టేజీ అదనం



శ్రీ బి. గిరిధర్ సింగ్,

గిరిధర్ వాణి సత్యవర్ష 9-62-77,

ఇస్లాంపేట, విజయవాడ -520 001. ✆ : 0866-3294745, 6545745

గిరిధర్‌వాణి ఆనంద నందనం, ఆరేపల్లి, ఫోన్ : 0866 - 3294745

website : www. appgv.org

email : info @ appgv.org appgv.email @ gmail.com

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణీ" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణీ ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణీ సత్యవర్ష అనే కార్యక్రమం జరపడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణీ. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణీ. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణీ వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ.......

-గిరిధర్ వాణీ ఆనందనందనం



## పుస్తక పరిచయం

జీవిస్తే భగవంతుడిలాగా జీవించాలి అనుకునే ప్రతి జీవికి సహజంగా జీవించటమే భగవంతుడిలాగా జీవించటం అని గిరిధర్ వాణీ సూచించింది. ఆ సూచనకు పుస్తక రూపమే ఈ ప్రయత్నం.

గిరిధర్ వాణీ ఆశ్రితులకు ఈ ఆభరణాన్ని 2009 శ్రీరామనవమి సంధర్భంగా (April 3rd, 4th, 5th) ప్రసాదించింది.

-గిరిధర్‌వాణీ ఆనందనందనం.

# సహజత్వము

– నీ ఆభరణము...

నిజ భగవంతుని యొక్క మార్గము **సహజము.**

భగవంతుడు చాలా సహజంగా వుంటూ, చాలా సహజంగా వ్యక్తమవుతూ, అంతే సహజంగా జీవికి సహాయం చేస్తున్నారు. బాబా ఎంతో సహజంగా వుంటారు కాబట్టే, జీవి భగవంతుని ఆస్వాదన పూర్తిగా చేయలేక పోతోందని చెప్పవచ్చు. ఎందుకంటే అంతటి సహజత్వాన్ని గుర్తుపట్టకల్గే నైపుణ్యం జీవిలో లేదు. ఎందుకంటే జీవి సహజంగా వుండట్లేదు. "బ్రతకటం అంటే భగవంతుని లాగా బతకటమే" అని ప్రతి జీవి తెలుసుకుంది. **భగవంతునిలాగా బతకటం అంటే సహజంగా బతకటమే.** సహజత్వము అనే ఆభరణాన్ని ధరించి శోభిల్లటమే. ఈ ఆభరణము జీవికి ఎలా లభ్యమవుతుందో, ఆ ఆభరణపు విశిష్టత ఏమిటో, దాని మెరుగును ఎలా నిలుపుకోవాలో తెలుసుకుందాం. దానికన్నా ముందు "బహుగొప్పవాడైవుండి కూడా అతి సహజంగా వున్న యజమానికి ఈ విషయాలను తెలియచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుందాం".

**A) ముందుగా ఈ ఆభరణాన్ని తయారు చేసుకోవటానికి కావల్సిన ముడి సరుకును గురించి తెలుసుకుందాం.**

ఏ ఆభరణమైనా బంగారం తోనో వెండితోనో లేదా మరేదైనా పదార్థంతోనో తయారు చేయబడుతుంది కదా! అలాగే **ఈ సహజత్వము అనే ఆభరణాన్ని తయారు చేయటానికి కావాల్సిన ముడిసరుకు "విషయా వగాహన"** "విషయావగాహనతోనే జీవికి సొంత పద్ధతి అన్నది పోయి సహజత్వం వస్తుంది". ఏ విషయాలను అవగాహన చేసుకోవాలి అంటే ముఖ్యంగా రెండు విషయాలను అవగాహన చేసుకోవాలి.



1. జీవి తన గురించి తను తెలుసుకోవాలి.
2. తను యజమానిగా స్వీకరించిన ultimate energy and absolute truth (అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ) గురించి తెలుసుకోవాలి.

పై రెండు విషయాలను ఒక దాని తర్వాత మరొకటి వివరంగా అవగాహన చేసుకోవటాని ప్రయత్నిద్దాం.

**1. జీవి తన గురించి తను తెలుసుకోవటం అంటే :**

జీవి ముఖ్యంగా తన జీవ లక్షణాలను తెలుసుకోవాలి. తన మనసతత్వాన్ని తెలుసు కోవాలి. తన లోపాలను తెలుసుకోవాలి. తనలో జరుగుతున్న విపరీత చర్యలు తెలుసుకోవాలి. తనను తను అద్దంలో చూసుకున్నట్లు చూసుకోవాలి. మోహమాట పడకుండా తన తప్పులను లోపాలను గుర్తించి అవి తప్పులే అని తన యెదుట తను ఒప్పుకోగల్గాలి. మామూలుగా జీవి తన బలహీనతలను కప్పి పుచ్చు కుని బలాలనే చూస్తూ అహంకరిస్తుంది. ఎప్పుడైనా ఆ బలహీనతలను గుర్తించాల్సి వచ్చి గుర్తిస్తే కుంగిపోతుంది. లేదా ఆ బలహీనతలను తనే సరిచేసు కోవటానికి విఫల ప్రయత్నం చేస్తుంది. లేదా తన లోపాలకు కారణం ఫలానా అని మరోవిషయాన్ని నిందిస్తుంది. అంటే ఆ కారణం లేకపోతే తను బ్రహ్మాండంగా వుండగల్గేవాడినని జీవి నమ్మకం. తనలో లోపాలకు కారణం అనుకుంటున్న వాటిని అణచటానికి ప్రయత్నిస్తాడు ఒక వేళ అణచవచ్చు కూడా. అయినా జీవికి వున్న బలహీనతలు పోవు. సరికదా సమయం వృధా అయిపోతుంది.

జీవి బలహీనతకు తగ్గ పరిష్కారం జీవి సమక్షంలో వున్నా దానిని గుర్తించలేదు జీవి. ఎందుకంటే తన నిజ సమస్య ఏమిటో జీవికి తెలిస్తే కదా. పరిష్కారాన్ని అందిపుచ్చుకోవడానికి వీలు వుంటుంది. జీవి తన సమస్యను

గుర్తించి, ఒప్పుకోలేదు సదా ఆ సమస్య ఫలానా విషయం వల్లే అని నిందిస్తాడు. ఆ విషయాన్ని చాలా ప్రయత్నించి తొలగిస్తాడు. అది కాకపోతే మరోటి జీవిని బలహీనపరుస్తూనే వుంటుంది. ఏదో ఒక విషయ ప్రభావం జీవి మీద పడుతూనే వుంటుంది. జీవి ఇలా అహంకారానికి, అభిమానానికి పోయి తనను తనే మోసం చేసుకుంటోంది. ఇలా జీవికి తన సమస్య ఏమిటో దాని పరిష్కారం ఏమిటో తెలియట్లేదు. అంటే జీవికి తన గురించి తనకు అవగాహన లేదు. కాబట్టి జీవి అహంకారానికో అభిమానానికో పోక తన లోపాలను గుర్తించాలి, ఆ లోపాలకు కుంగిపోకూడదు. జీవిలోనే జీవి యజమాని వుంటుంది కదా ఆ యజమాని ముందే తన లోపాలను ఒప్పుకోవాలి, సహాయం కోరాలి, లోపాలను క్షమించమనాలి. ఇలా చేయటం వల్ల మూడో కంటికి కూడా తెలీదు కాబట్టి నిర్మొహమాటంగా తనలో తను లోపాలను ఒప్పుకోగల్గాలి. అప్పుడు భగవంతుడు చూపిన పరిష్కారం జీవికే స్వయంగా అందుతుంది. జీవి అర్థించినా, అర్థించక పోయినా కూడా సహాయం పరిష్కారం రూపంలో అందుతూనే వుంటుంది కానీ **జీవి తన సమస్యను గుర్తించకపోవటం వల్ల పరిష్కారంను గుర్తించట్లేదు.** జీవి సమస్యను తన సొంత విధానంలో పరిష్కరించకుండా భగవంతుని సూచన మేరకు పరిష్కరించుకోవాలి. అప్పుడే సమస్య పూర్తిగా పోతోంది. ఉదాహరణకి జీవి మనసు పదే పదే ఒక విషయాన్ని గుర్తు చేస్తోంది అనుకుందాం. ఇల్లు కట్టాలి అని గుర్తు చేస్తోంది అనుకుందాం. ఇల్లు కట్టేస్తే ప్రశాంతంగా వుండొచ్చు అని కట్టేసాం. ఇప్పుడు మనసు మరో దాన్ని గుర్తు చేస్తోంది దాన్నీ చేసేసాం. ఇప్పుడు ఇంకోటి గుర్తు చేస్తోంది. అంటే మనం చేస్తున్న పరిష్కారాలు శాశ్వత ప్రయోజనాన్ని ఇవ్వట్లేదు. మనసు ఏదో ఒకటి చూపి అశాంతికి గురిచేస్తోంది అని గుర్తించి, మనసు ఇబ్బంది పెడుతున్న విషయాన్ని ఒప్పుకుని మనలో వున్న



యజమానికి ఆ విషయం అప్పచెప్పుకుని శరణు వేడితే దానికి పరిష్కారం లభ్యమవుతుంది.

సమస్యను గుర్తు చేస్తున్న మనసే పరిష్కారాన్ని గుర్తు చేస్తుంది. నీ యజమాని నీకు సమస్యను కాక పరిష్కార రూపంలో వున్న భగవంతుడిని feel అవటం నేర్పిస్తారు. నీకు ఏదైనా సందేహం వస్తే అలా రాకూడదని Package ని కట్టడి చేయడం కన్నా ఆ సందేహాన్ని యజమాని ముందు పెట్టి నువ్వు వదిలేస్తే నీకే పరిష్కారం అందుతుంది.

**ఇది క్రమేణా అలవాటు అయితే నీకు సొంతంగా స్పందించే అలవాటు పోయి సహజంగా స్పందించటం అలవాటు అవుతుంది.** చిన్న చిన్న విషయాలలో సహజంగా వుండటం అలవాటు అయిన జీవికి ఎంత పెద్ద విషయంలో అయినా సరే ఎంత క్లిష్టపరిస్థితులలో అయినా సరే సహజంగా స్పందించటం అలవాటు అవుతుంది. ఇక్కడ **ఒక ముఖ్య హెచ్చరిక** ఏమిటంటే లోపాలను గుర్తిస్తున్నప్పుడు కుంగిపోకూడదు. ఎన్ని లోపాలు వున్నా సరే అన్నిటినీ సరిచేసే యజమాని వున్నాడని ధైర్యంగా నిలబడితేనే శాశ్వత పరిష్కారం అందుతుంది. అలాగే జీవి తన బలాలను చూసి అహంకరించకూడదు. తనలో వున్న తన యజమాని ప్రసాదించిన ప్రసాదంగా బలాలను భావించాలి కానీ తన గొప్పగా జీవి భావించకూడదు.

2. **తన యజమానిని గూర్చిన విషయావగాహన అంటే :-**

తన యజమాని తనను ప్రేమిస్తున్నారని జీవి గమనించాలి. జీవి బలహీనతలను కలిగి వున్నా, బలమును కలిగివున్నా యజమాని ప్రేమలో మార్పురాదని జీవి గుర్తించాలి. భయపడక తన లోపాలను ఒప్పుకోవాలి జీవి.

యజమాని, జీవి లోపాలని తప్పక **క్షమిస్తారని** వాటిని తప్పక పరిష్కరిస్తారని జీవి విశ్వసించాలి.

యజమాని **సర్వజ్ఞుడని,** జీవి లోపాలు వాటి పరిష్కారాలు ఆయనకు తెలుసునని నమ్మి వాటిని జీవి ఒప్పుకోవడం తన ప్రయోజనం కోసమేనని జీవి గుర్తించాలి.

సర్వానికీ **ఆధారం** యజమాని కాబట్టి జీవి తను ఆధారపడాల్సింది యజమానిపైనే అని గుర్తించాలి. ఆయన **సర్వసత్తాని** ఆశ్రయించాలి.

"ఈ పద్ధతిలో నా సమస్యను పరిష్కరించండి" అని యజమానికి సూచనలు ఇవ్వక యజమానిని వారి **సొంత పద్ధతిలో** పని చేయనివ్వాలి.

యజమాని పని తీరుకు జీవి **సాక్షిగా** వుండాలి కానీ, ఆ పని తీరును విశ్లేషించ కూడదు, అనుకరించకూడదు.

జీవిని ప్రేమిస్తూ, క్షమిస్తూ, తీర్చిదిద్దుతున్న **యజమానినే గుర్తించాలి** జీవి. అలా కాక యజమానిని వదిలేసి కేవలం ఆయన ప్రేమను, ఆయను క్షమను మాత్రమే గుర్తిస్తూ పోతే జీవి చెడిపోయే ప్రమాదం వుంది. "నన్ను కాబట్టి యజమాని ప్రేమిస్తున్నారు" అనే అహంకారంలోకి జీవి వెళ్ళే ప్రమాదం వుంది. ఇలానే వుంటే జీవికి, బాబాకి gap వస్తుందని గుర్తించాలి.

యజమాని సదా జీవిని చూస్తూనే వున్నారు కానీ జీవే ఆ చూపునుండీ తప్పిపోతోంది. కాబట్టి "బాబా నన్ను చూడు, నా ఇబ్బందిని చూడు" అని జీవి యజమానిని పదే పదే ప్రార్ధించి పీకేయకూడదు. "బాబా నీ రక్షణ వలయం నుండీ, నీ చూపు నుండీ నేను తప్పిపోయి వుంటాను అందుకే నాకు ఈ సమస్య వచ్చింది. కాబట్టి నన్ను క్షమించి తిరిగి నీ చూపులో నిలపవా" అని **ప్రార్ధించాలి.** జీవి నిజ ప్రార్థన చెయ్యాలి యజమానికి.



ఇలా జీవి యజమాని యొక్క ప్రేమ పట్ల, ఆయన క్షమా గుణం పట్ల, ఆయన సర్వజ్ఞత పట్ల, ఆయన సర్వసత్తా పట్ల అవగాహన కలిగి, ఆయన పని తీరుకు సాక్షిగా వుండి, ఆయన సొంత పద్ధతికి ప్రాధాన్యత ఇస్తూ, ఆయనకు నిజ ప్రార్థన చేస్తూ వుంటే చాలు, జీవి తన సొంత పద్ధతిని కోల్పోయి యజమాని యొక్క సహజపద్ధతిలోకి వచ్చేస్తుంది.

జీవికి, తన పట్ల, యజమాని పట్ల వున్న ఈ విషయావగాహనే సహజత్వము అనే ఆభరణము తయారు కావటానికి కావాల్సిన ముడి సరుకు.

**B) ముడి సరుకులో వున్న మలినాలను తొలగించటం తెలుసుకోవాలి :-**

ఆభరణాన్ని తయారు చేయడానికి మనం ఎంచుకున్న పదార్థంలోని మలినాలను తొలగించుకోవాలి, పదార్థన్ని పరిశుద్ధంగా వుంచాలి అప్పుడే మంచి ఆభరణం తయారు అవుతుంది.

**1. జీవి తన గురించి తను తెలుసుకునే విధానంలో తొలగించాల్సిన మలినాలు**

ముందుగా జీవి తన గురించి తను తెలుసుకుంటున్నప్పుడు తన లోపాలను సరి చేసుకోవటానికి తన **పూర్వానుభవాన్ని ఆశ్రయిస్తాడు లేదా శాస్త్రాలను అనుసరిస్తాడు** లేదా ఇతరులు **నడిచిన మార్గాన్ని అనుకరిస్తాడు.** ఇవన్నీ మలినాలే పూర్వానుభవాన్ని ఎలా ఆశ్రయిస్తాడు? ఆ సమయంలో ఆ సమస్యకు పరిష్కారం లభించి వుండవచ్చు కానీ ప్రతీ సమస్యకు అదే పరిష్కారం కాదుగా? ఒక వేళ అదే సమస్య ఎదురైనా ఈ సారి పరిష్కారం మాత్రం గతంలో నిదికాదు. ఎందుకంటే గతంలోనిది శాశ్వత పరిష్కారం అయితే అసలు సమస్య తిరిగి వచ్చేది కాదుకదా. కాబట్టి జీవి తన పూర్వానుభవాన్ని ఆశ్రయిస్తే సమస్య పరిష్కరింపబడక పోగా ప్రస్తుతంలో కూడా బాబా చూపులో వుండక గతంలోకి వెళ్ళడంతో బాబా నుంచీ ఎడం అయిపోతుంది. బాబాకి జీవికి gap పెరిగి పోతుంది. బాబా నుంచీ జీవిని యెడం చేసేది ఏదైనా మలినమే. కాబట్టి

పూర్వానుభవం అనే మలినాన్ని తొలగించాలి. ఒక వేళ గతంలో అది బాబా ఇచ్చిన సలహానే అయినా మనం పట్టి పట్టి గుర్తుంచుకోవక్కర్లేదు. ఆ సలహా నిజంగా బాబా ఇచ్చినదే అయితే అది మనలని వదిలి వెళ్ళదు. అదే మనలని fallow అవుతుంది. కాబట్టి మనం దాన్ని గుర్తుంచుకుని రిపీట్ చెయక్కర్లేదు ఒక వేళ బాబా ఇచ్చిన సలహానే అయినా గుర్తుండట్లేదు అంటే జీవి దానిని మనసా వాచా కర్మణా విశ్వసించి వుండక పోవచ్చు. జీవి బాబా ఇచ్చిన సలహాని మనసా వాచా కర్మణా విశ్వసిస్తే ఆ సలహా, దాని ఫలం రెండూ కూడా జీవి వెనకాలా పడి వస్తాయి. కాబట్టి జీవి బుద్ధి పూర్వకంగా గుర్తుంచుకుని, దానికి కొంత సొంత అభిప్రాయాన్ని జోడించుకుని తన అవగాహనను మలిన పరుచుకోకూడదు. బాబా ఇచ్చిన సలహాకు సాక్షిగా వుంటూ బాబానే ఆశ్రయిస్తే ఆ సలహానే జీవి వెంబడిస్తుంది. అలాకాక పాత అనుభవాన్ని అనుసరిస్తే బాబాని కాక బాబా సలహాని ఆశ్రయించినట్లు కదా! బాబాతో వుంటే ఏ నిమిషానికి కావాల్సిన సలహా ఆ నిమిషంలో వస్తుంది.

అదే బాబా సలహాతో వుంటే ఆ సలహా అన్ని చోట్లా వర్తించకపోవచ్చుకదా! కాబట్టి జీవి తన అవగాహనలో పూర్వానుభవాన్ని తొలగించి బాబానే నిలపాలి.

అలాగే జీవి తనకు కావాల్సిన సలహా కోసం శాస్త్రాలను అనుసరించకూడదు. ఎందుకంటే శాస్త్రంలో వున్నది నిజమే అయివుండవచ్చు కానీ ఆ నిజాన్ని గ్రహించి అన్వయించుకోగల్గడం జీవికి వచ్చి వుండక పోవచ్చు కదా! ఉన్న విషయానికి జీవి తన సొంత అర్థం తీసుకుని అన్వయించుకుంటే అనర్థం జరుగుతుంది కదా. అందుకే పుస్తక జ్ఞానం ఒక్కటే పనికి రాదని ఆ శాస్త్రాలే ఘోషిస్తున్నాయి. ఒక ఉదాహరణ : శాస్త్రాలలో చిత్తంలో ఏ విషయం తిరగకూడదు అని వున్నది అనుకుందాం. అది చదివిన జీవికి "చిత్తంలో ఏ విషయం తిరిగకూడదు"



అన్నమాట దానికై చేసే ప్రయత్నాలే చిత్తంలో తిరుగుతూ వుంటాయి. ఒక్కోసారి కొన్ని ప్రమాదాలని తప్పించుకోటానికి ఒక మాటే జీవి చిత్తంలో బాబా కావాలనే రిపీట్ అవనిస్తారు. అలాంటప్పుడు ఈ శాస్త్రజ్ఞానంతో మనం చిత్తాన్ని శూన్య పరుచుకోవాలనుకున్నా ఎలా శూన్యం అవుతుంది? పైగా మన ప్రయత్నం బాబా మనకు చేస్తున్న మేలుకు అడ్డం కదా! అప్పుడు మన శాస్త్రజ్ఞానం మలినమే కదా. అదే యజమాని అయితే "చిత్తం ఎలా వుంటే నీకెందుకు దాని ప్రభావం నీ మీద పడనీయకు చాలు" అని జీవికి నేర్పిస్తూ క్రమేణా చిత్తాన్ని శూన్యం చేస్తారు. అవసరార్థం ఒక్కోమాటను చిత్తంలో నిలుపుతారు. బాబా నిలిపిన మాటే కాబట్టి అది పని పూర్తయ్యే వరకూ నిలిచి తర్వాత దానంతట అదే drop అయిపోతుంది తద్వారా చిత్తం ఖాళీ అయిపోతుంది. కాబట్టి జీవి తన అవగాహనలో శాస్త్రజ్ఞానాన్ని తొలగించి క్షణం క్షణం అందుతున్న బాబా సలహాపైనే ఆధారపడాలి.

అలాగే జీవి తన పరిష్కారం కోసం ఇతర జీవులు నడిచిన మార్గాన్ని ఎంచు కోకూడదు. ఇతర జీవులు నడిచింది సత్యమే కావచ్చు కానీ అది **నీకు తెలియ కుండా నడిస్తే** నువ్వు **అనుకరించినట్లు అవుతుంది కానీ సత్యాన్ని అనుసరిస్తున్నట్లు అవ్వదు.** ఒక జీవి మనసతత్వానికి తగ్గట్లు, ఆ జీవి లక్ష్యానికి తగ్గట్టుగా, ఆ జీవి సామర్థ్యానికి తగ్గట్లుగా బాబా ఇచ్చిన పరిష్కారం ఇతరులకు అంతే మేలు చెయ్యకపోవచ్చు కదా. ఎందుకంటే జీవులు అనేకం వారి తత్వాలు అనేకం కదా!

అదే పూర్వానుభవాన్ని కానీ, శాస్త్ర జ్ఞానాన్ని కానీ, ఇతరుల మార్గాన్ని కానీ జాగ్రత్తగా పరికించి తనకు కావల్సిన దానిని స్వీకరించే సత్తాని (హంసలా వేరు చేయగల్గ జీవికి) కలిగి వున్న జీవికి ఇవేవీ మలినాలు కావు. ఆ సత్తా లేని

జీవికి, ఆ సత్తా వచ్చేదాకా ఇవన్నీ మలినాలే కాబట్టి జీవి వాటిని తొలగించుకుని పరిశుద్ధమైన విషయావగాహన కలిగి వుండాలి.

**2. జీవి యజమాని గురించి తెలుసుకునే విధానంలో తొలిగించాల్సిన మలినాలు :**

యజమాని గురించిన విషయం తెలియబడుతున్న ప్రతీ సారీ అది adopt అవ్వనీయకుండా ఒక మలినం అడ్డుపడుతూ వుంటుంది. అదేమిటంటే **ఇది నాకు తెలుసు అనో, ఇది నా దగ్గర వుంది** అనో, చిన్నప్పుడే ఈ విషయాన్ని అవపోసన పట్టేసాననో అనిపిస్తుంది జీవికి. దాంతో ఆ విషయం జీవి అహానికి adopt కాదు. ఆ విషయం, ఆ లక్షణం జీవి పేరు మీద రిజిష్టర్ అవ్వదు. జీవికేమో నాకు ఈ విషయం నిజంగానే తెలుసుగా అనిపిస్తుంది. దానికి యజమాని ఏమంటారంటే

"నీకు తెలిస్తే ఆ విషయానికి తగ్గ ఫలం ఏమి అనుభవించావో చెప్పు" అంటారు. జీవి దగ్గర కంకర రాళ్ళు, ఇసుక, తారు, వాటిని కలిపే మిషన్ అన్నీ వున్నాయి. కానీ వాటిని కలిపే నైపుణ్యం, రోడ్డు వేసే సైన్యం, ఆ రోడ్డు మీద తిన్నగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకోగలిగే సత్తా జీవికి లేదు. అలాగే "బాబా చెప్పే మాటలు నాకు తెలుసు కదా" అనుకుంటుంది. కానీ వాటిని సరైన పద్ధతిలో, సరైన సమయంలో సరైన విషయంలో ఉపయోగించి లబ్ధిపొందటం చేత కాదు జీవికి అదే "నాకు తెలుసు, నాకు వచ్చు" అనే మాటలను పక్కన పెట్టి యజమాని మాటలని మనసా వాచా కర్మణా ఆచరిస్తే ఎంత ఫలం వుంటుంది. "నాకు తెలుసు" అన్న భావంలో కూడ పరిశుద్ధ మనసుతో యజమాని మాటను వింటే అది నేరుగా జీవి అహానికి adopt అయి ఆ లక్షణం జీవిలో



మమేకమై పోతుంది. **"నీకు తెలుసు అనుకుంటున్న విషయమే యజమాని చెప్తున్నారని అనటమే కదా శరణాగతి అంటే,** అది లేని నిన్ను నేను ఎలా ఉద్ధరిస్తాను" అంటారు యజమాని. కాబట్టి బాబా మాట వినేటప్పుడు, అవగాహన చేసుకునేప్పుడు మనసు ఖాళీగా వుండాలి అప్పుడు అది ఒక మాట కాదు జీవి సత్తాలో ఒక కిరణం అవుతుంది సహజంగా! అలాగే యజమాని జీవిని ఉద్ధరిస్తూ జీవి లోపాలను సరిచేయబోతే, **జీవి ఆ లోపాలను ఒప్పుకోక సంజాయిషీ ఇవ్వటం** మరో మలినం. భగవంతుడికి ఏదీ అంటదు అయినా జీవి యజమానిగా స్వీకరించిందని జీవి record ని చూసి ఇది తప్పు అంటే, జీవి "అలాగా దేవా! మరోసారి చేయను" అనదు. ఆ తప్పు ఎందుకు చేయాల్సి వచ్చిందో సంజాయిషీ ఇస్తుంది. మాట పడాల్సి వచ్చింది అని ఏడుస్తుంది. అంటే ఎంతటి అభిమాన, అహంకారాలలో వుందో కదా జీవి. యజమాని చెప్తే మాట పడలేనంటే ఆ జీవికి యజమాని ఎందుకు? గాలి వాటంగా కొట్టుకుపోతే సరిపోతుంది కదా! యజమాని చేత చెప్పించుకున్నాం అనే గర్వ భంగమే జీవి దగ్గర కనబడుతుంది కానీ "ఏది అంటని తండ్రి నా కోసం సలహా ఇచ్చారే ఎంత ప్రేమ బాబాకి" అన్న గుర్తింపు కృతజ్ఞత జీవి దగ్గర కనబడటం లేదు. దాంతో అతి సహజంగా లభించాల్సిన క్షమ జీవికి లభించట్లేదు. యజమాని లోపాన్ని గుర్తుచేసిన క్షణంలో మాట్లాడక ఒప్పుకుంటే ఏమీ చేయకుండా అతి సహజంగా ఆ లోపం పరిష్కరించబడుతుంది కదా. సహజంగా జరిగే ప్రక్రియకి జీవి అభిమానంతో ఇచ్చే సంజాయిషీ అడ్డే కదా! మలినమే కదా!

అలాగే జీవి ఉద్ధరింపు కోసం యజమాని ఇచ్చే సూచనలను సాధించటానికి తనదైన శైలిలో **ప్రయత్నం** చేస్తూ వుంటుంది జీవి. ఇవాళ ఇలా చెప్పారు ఇలా చెయ్యాలి అని ప్రయత్నంలో పడి చెప్పిన చోట వుండదు జీవి. నిజానికి జీవి

ఖాళీగా వుండి యజమాని చెప్పేది వింటే, యజమాని మాటే జీవి అంతఃకరణకి కీ ఇచ్చినట్లు అయి ఫలితం వచ్చేస్తుంది.

సహజంగా జరిగే ఈ ప్రక్రియకు ప్రయత్నం అనే మలినం అడ్డు వస్తోంది. "ఇలా చెప్పారు నాకు, ఇలా అర్థమైంది నాకు. నాకు అర్థమైందే correct" ఇలా అనేక మలినాలు చేరతాయి ప్రయత్నంలో, ప్రయత్నం విజయవంతమైతే ఒక రకంగా కాక పోతే మరో రకంగా జీవి చెడిపోతుంది.

కాబట్టి యజమాని చెప్పే సూచనలను "నాకు వచ్చు" అనీ, యజమాని లోపాలు చేప్తే "నా దగ్గర అలాంటి లోపాలు లేవు" అనీ, యజమాని సలహాఇస్తే "నేను చేస్తాను" అనే ప్రయత్నాన్ని, అడ్డువేసుకోకూడదు జీవి. యజమాని ఏది చెప్పినా ఖాళీగా వినగల్గాలి జీవి అప్పుడు సహజంగా జరిగే ప్రక్రియలో ఏ మలినాలూ అడ్డురావు. ఖాళీగా వినాలి అన్నప్పుడు ఎందుకు చెప్పటం అంటే విషయావగాహనే కదా ఆభరణానికి ముడి సరుకు అందుకే చెప్పబడటం జరుగు తోంది.

ఇలా ముడి సరుకైనా విషయావగాహనలో వుండే ప్రయత్నం. సంజాయిషీ ఇవ్వడం, అభిమానపడటం, అన్నీ ఉన్నాయి అనే భ్రమపడటం లాంటి మలినాలను తొలగించాలి. జీవి తన గురించి తనకు కలిగే విషయావగాహనలో పూర్వానుభవం, శాస్త్రజ్ఞానం, ఇతర మార్గ అనుకరణ లాంటి మలినాలను తొలగించాలి. అప్పుడే ఆభరణం తయారు కావటానికి కావల్సిన పరిశుద్ధ ముడి సరుకు తయారైనట్లు

**C) ఆభరణం క్రమేణా తయారయి మెరుపు సంతరించకోవడం :**

పరిశుద్ధపరచబడిన "విషయావగాహన అనే ముడిసరుకు సిద్ధంగా వుండటంతో ఆభరణం తయారవ్వడం మొదలైంది. ఆ ఆభరణం అనేక శోభలను సంతరించు కోవడం జరుగుతోంది.



ఈ ఆభరణం 16 మెరుగులను సంతరించుకుంటుంది. అవి ఏమిటి అన్న విశ్లేషణలోకి వెళితే మనసు సహజంగా స్పందిస్తూ 4 మెరుగులను సంతరించుకుంటుంది. మనసు భగవంతుడిని గూర్చి భావిస్తూ (మనసుకు మనసు) ఆ భావము మాత్రమే నిజం కాదని గ్రహిస్తూ (మనసుకు బుద్ధి) ఎదురవుతున్న నిజాన్ని ఒప్పుకోగల్గుతూ (మనసుకు ఎరుక) ఎదురవుతున్న నిజానికి అడ్డుపడకుండా వుంటుంది (మనసుకు స్పృహ)

అలాగే బుద్ధి సహజంగా స్పందిస్తూ 4 మెరుగులను సంతరించుకుంటుంది. బుద్ధి తన లోపాలను గ్రహిస్తూ (బుద్ధికి మనసు), ఆ లోపాలను ఒప్పుకుంటూ (బుద్ధికి బుద్ధి), ఆ లోపాలను బాబా ముందు వుంచి వాటి పరిష్కారాలను ఎరుగుతూ (బుద్ధికి ఎరుక) ఆ పరిష్కారాలను సరైన సమయంలో సరైన పద్ధతిలో apply చేస్తూ (బుద్ధికి స్పృహ) వుంటుంది.

అలాగే ఎరుక కూడా సహజంగా స్పందిస్తూ 4 మెరుగులను సంతరించుకుంటుంది. ఎరుక ఎదురవ్వబోయే సమస్యలను ఊహిస్తూ (ఎరుకకి మనసు), వాటికి పరిష్కారాలని గ్రహిస్తూ (ఎరుకకి బుద్ధి), ఆ పరిష్కారాలని అన్వయించుకుంటూ (ఎరుకకి ఎరుక), అన్వయించుకోగా వచ్చిన విజయాలతో సంతృప్తిపడక మరింత alert గా మరింత చాకచక్యంగా (ఎరుకకి స్పృహ) ప్రవర్తిస్తూ వుంటుంది.

అలాగే జీవి యొక్క స్పృహ కూడా సహజంగా స్పందిస్తూ 4 మెరుగులను సంతరించుకుంటుంది. స్పృహ సమస్యలను దేనినీ ఊహించకుండా వుంటూ వేగంగా వుంటూ (స్పృహకి మనసు) సంధర్భానికి తగ్గట్లు అప్పటికప్పుడూ ఏ plan లేకుండా స్పందిస్తూ (స్పృహకి బుద్ధి) అన్వయించుకుని ఆపాదించుకున్న సత్యాన్ని మళ్ళీ మళ్ళీ వాడుకలోకి తెచ్చుకుంటూ (స్పృహకి ఎరుక) సత్యం వాడబడుతుంటే, ఖజానా వాడబడుతుంటే వాడబడుతున్న వాటిని కాక ఎవరికి

వాడుబడుతున్నాయో ఆ దివ్యత్వాన్ని మాత్రమే చూస్తూ (స్పృహకి స్పృహ) వుంటుంది.

ఇలా జీవి యొక్క మనసు, బుద్ధి, ఎరుక, స్పృహ సహజంగా స్పందిస్తూ తీర్చిదిద్దబడతాయి. ఈ 16 కళలు సహజత్వము అనే ఆ ఆభరణపు 16 మెరుగులు లాంటివి. ఆభరణం శోభాయమానంగా తయారయింది దీనిని ధరించి జీవి "కళాధరు"డైనాడు దీనిని ధరించి జీవికి మరింత శోభ మరిన్ని మెరుగులూ చేకూరతాయి. అవి ఏమిటో తెలుసుకుందాం!

**D) సహజత్వం అనే ఆ ఆభరణం ధరించిన జీవికి చేకూరే మరిన్ని మెరుపులు:**

"సహజత్వం" ఆభరణం ధరించిన జీవికి ప్రతి విషయం సహజంగా జరగబడు తుంది. జీవి యొక్క ప్రతి కార్యము జీవి సమక్షంలో సహజంగా జీవి యొక్క ప్రమేయం లేకుండా జీవి ద్వారానే జరగబడుతుంది. దాంతో జీవి కర్త, కర్మ, క్రియ, ఫలము ఫలభోగి అన్నీ అయివుంది కూడా ఏదీ కాకుండా అయిపోతాడు. క్రియ వల్ల శ్రమ కానీ, ఫల భోగం వల్ల కలిగే కర్మ కానీ ఏదీ అంటదు జీవికి. దాంతో జీవికి ఏమీ అంటక తేలికగా వుంటోంది. కేవలం ఉనికిలా వుంటుంది. ఈ సహజత్వం అనే ఆభరణం ధరించటం వల్ల జీవికి వచ్చిన మరో శోభే ఈ **తేలికతనం. ఉనికి** అనబడే స్థితి. ఉన్నది అన్న గుర్తు తప్ప ఏమీ లేనంత తేలికతనం ప్రాప్తించబడింది జీవికి.

ఈ తేలిక తనం వల్ల జీవికి ఎలాంటి పరిస్థితిలోనైనా **చొచ్చుకు పోగలిగే తత్వం** ఏర్పడుతుంది. (Penetrating nature) Light (వెలుగు) అయినా చెక్క అడ్డు వస్తే ఆగిపోతుంది. శబ్దం ప్రయాణించటానికైనా వాతావరణం కావాలి. కానీ ఈ స్థితిలో వున్న జీవి మాత్రం ఎక్కడికైనా చొచ్చుకు పోగలదు. అంటే శబ్దం, దృశ్యం (వెలుగు) చేరలేని స్థలాలలో కూడా చొరబడి పోగలదు అంటే



అడవుల్లోకి అని కాదు. అన్నిటికీ అతీతంగా కూడా పోగలదు అని అర్థం. ఈ లక్షణం సహజత్వం వల్ల వచ్చిన తేలిక తనంతోనే సాధ్యమైనది.

జీవి తేలికై, అతీతంగా ఎక్కడైనా పోగలదు అనుకున్నాం కదా! ఆ పోయిన చోట అంటే సహజంగా, యధాలాపంగా స్పందించగలదు కూడా ! (అంటే Spontanious గా react కాగలదు) అంటే ఎంత అతీతంగా వున్న తన ఉనికిని కలిగే వుంటుంది. అతీత స్థితులలో పడి లేకుండా అయిపోదు జీవి. ఎక్కడైనా అప్పటికప్పుడు ఏ plan లేకుండా సహజంగా స్పందించగలదు జీవి. ఈ **Spontaneous nature** కూడా జీవికి సహజత్వం వల్లే వచ్చింది. అంటే జీవి **సర్వపరిపూర్ణ తత్వంలో** ప్రవేశించింది.

ఇంకా జీవి ఏ కష్టాన్ని అయినా తను స్వీకరించక పరిష్కరించగల్గే **చతురతను, సమయస్ఫూర్తిని** కలిగి వుంది. సహజంగా వుండటం వల్లే సమయ స్ఫూర్తి ఏర్పడింది జీవికి **సందర్భోచిత హాస్యాన్నీ** ఈ జీవి సహజంగా పండించగలదు.(Sense of humour), ఇలాంటి ఎన్నో శోభలను సంతరించు కుంటుంది జీవి. ఈ సహజత్వం అనే ఆభరణం ధరించిన జీవి కళాధరుడై, సర్వాతీతుడై, సర్వపరిపూర్ణుడై, చతురుడై, స్ఫూర్తివంతుడై, హాస్యభరితుడై నిత్యజాగృతుడై, చైతన్యవంతుడై, విరాజిల్లుతున్నాడు. సహజత్వం వల్ల ఇన్ని లాభాలు వున్నాయి. ఉన్న భగవంతుడినే ఏ సందేహం లేకుండా సహజంగా గమనించడం వలనే ఇదంతా సాధ్యమైంది కాబట్టి జీవికి భగవంతుడిని సహజంగా గమనించడం రావాలి. సృష్టి రచనే జీవికి ఈ విషయాన్ని ప్రబోధించేలా వుంది. ఉదాహరణకు బురదలో వున్న పద్మం కేవలం పద్మాన్నే ఆస్వాదించేలా కింద బురదను వుంచడం జరిగింది. అంటే అక్కడి విషయాన్ని కాక భగవత్ మహిమను చూడటం అలవాటు చేసుకోవాలని పద్మం సూచిస్తుంది. ఆ సూచన సహజంగానే అందుతోంది.

కోకిల నలుపు రంగును చూస్తే దాని పాటను ఆస్వాదించలేము కదా! సృష్టిరచనకే మనకు విషయాన్ని కాక భగవంతుడినే గమనించమని సహజంగా ప్రోత్సహిస్తుంది.

గమనిస్తే ఇలాంటి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. కాబట్టి భగవంతుడిని మాత్రమే గమనించాలి అనేది ప్రతి జీవికి ప్రాథమిక సూచన.


జీవికి తన పట్ల, యజమాని పట్ల వున్న పరిశుద్ధమైన విషయావగాహన వల్ల సహజత్వం అనే ఆభరణం లభించింది. ఆ ఆభరణం జీవికి మరిన్ని మెరుగులను తెచ్చింది. ఇంతటి ఆభరణాన్ని ధరింప చేసిన మన యజమాని అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం!

సహజుడా జై !
సహజ మార్గమా జై !
సహజత్వ ప్రదాతా జై !
కళాధరా జై !
సర్వాతీతుడా ! జై !
సర్వపరిపూర్ణుడా జై !
చతురుడా జై !
స్ఫూర్తివంతా జై !
స్ఫూర్తి ప్రదాతా జై !
హాస్య భరితా జై !
సర్వాలంకార భూషితా జై !
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా గిరిధర్ వాణీ జై !

– గిరిధర్ వాణి







## అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా గిరిధర్ వాణీని ఒప్పదల పొంది, యజమానిగా స్వీకరించిన ప్రతి జీవికి, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా చేసిన దిశా నిర్దేశము

1. జీవి, తన దివ్యత్వాన్ని(శక్తి-యుక్తులను)అపరిమితంగా పెరగనిస్తూ, ఆ దివ్యత్వంతో జతకూడి ఆనందించటమే తన **లక్ష్యంగా** వుండాలి.
2. ఈ లక్ష్యాన్ని పొందటానికి, జీవి తనదైన అభిప్రాయము - ఆలోచనలతో పని చేస్తూ శ్రమ నొందక, తన దివ్యత్వాన్ని పని చేయనీయాలి. ఆ పనిని జీవి మౌనంగా గమనిస్తూ దివ్యత్వాన్ని ఆస్వాదించాలి. Let "it" to Work అనబడే ఈ Concept జీవిని లక్ష్యానికి చేర్చే **మార్గము.**
3. అందరిలోనూ భగవంతుడు వున్నా జీవి తను యజమానిగా స్వీకరించిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మానే గమనిస్తూ, గ్రహిస్తూ, స్వీకరిస్తూ అన్వయించుకోవాలి. (Observe ☛ Absorb ☛ Adopt ☛ Apply)దీనినే తన ధర్మంగా గుర్తెరిగి ఈ స్వధర్మం అనే **ఆయుధంను** జీవి సదా ధరించాలి.
4. జీవి తన ఇష్టానుసారం **సేవ** చేయక, తనలో వున్న దివ్యత్వాన్నే సేవచేయనివ్వాలి. అప్పుడు ఆ దివ్యత్వం యజమాని నిర్దేశించిన రీతిలోనే సేవచేస్తూ, యజమాని చేతిలో పనిముట్టు లాగా జీవిని వుంచి ధన్యతను చేకూరుస్తుంది.
5. యజమానే తనను ప్రేమిస్తున్నారని జీవి విశ్వసించి, ఆ **ప్రేమ** తనతో నిరంతరం సహచరిగావుంటున్న విషయాన్ని గమనించాలి.ఆ ప్రేమలోనిరంతరం తరించాలంటే **"పరిశుద్ధత"** ను తప్పక కలిగి వుండాలని జీవి గుర్తుంచుకోవాలి.
6. యజమాని తనకు చేస్తున్న మేలును గమనించి, ఆ మేలును సదా సంతోషంగా స్వీకరించి లబ్ధి పొందటమే జీవి యొక్క **సత్యము**

ఇలా యజమాని నిర్దేశించిన రీతిలో నిజ జీవితాన్ని జీవించే వారికి ఏ నిందా రాదు. ఒకవేళ నింద వచ్చినా సత్యమే వచ్చి, జీవి సత్యానికి సాక్ష్యమిస్తుంది. ఇదే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా ఇచ్చే **అభయం.**